**COMMUNIST PARTY OF INDIA (MARXIST)**

**ANDHRA PRADESH COMMITTEE**

H.No. 27-28-12, CPI(M) State Committee Office
Yamalavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

ప్రచురణార్థం/ప్రసారార్థం :

విజయవాడ,
తేది :17 మే, 2022,

# స్థానిక సంస్థల హక్కులను కాలరాయొద్దు

14, 15వ ఫైనాన్స్ కమీషన్ ద్వారా స్థానిక సంస్థలకు వచ్చిన నిధులను రాష్ట్ర ప్రభుత్వం తమ ఖాతాలకు మల్లించడాన్ని భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) రాష్ట్ర కమిటీ తీవ్రంగా ఖండిస్తున్నది. తక్షణమే నిధులను స్థానిక సంస్థలకు విడుదల చేయాలని సిపిఐ(యం) డిమాండ్ చేస్తున్నది.

స్థానిక సంస్థల అనుమతి లేకుండానే ఫైనాన్స్ కమీషన్ ద్వారా వచ్చిన నిధులను పాతబకాయిలు, విద్యుత్ బిల్లులు, రాష్ట్ర అవసరాల కోసం అనే పేరుతో రాష్ట్ర ప్రభుత్వం తమ ఖాతాలో వేసుకుంది. ఫలితంగా కనీసం విద్యుత్ లైట్లు, బ్లీచింగ్ పౌడర్‌ను కూడా చల్లుకోవడానికి నయాపైసా లేకుండా స్థానిక సంస్థలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నాయి. ఈ రకంగా స్థానిక సంస్థలను నిర్వీర్యం చేయడం గర్హనీయం. ఇలాంటి పరిస్థితుల్లో గ్రామ పంచాయితీల అవసరాల నిమిత్తం స్థానిక సర్పంచ్‌లు లక్షల రూపాయలు అప్పులు చేసి తీర్చలేక అనేక అవస్థలు పడుతున్నారు. కొన్నిచోట్ల ఆందోళనల బాట పట్టారు. కొంతమంది నిరసనగా రాజీనామాలు చేశారు.

బిజెపి రెండవసారి అధికారంలోకి వచ్చిన తర్వాత ఫెడరల్ వ్యవస్థను కాలరాస్తుంది. స్థానిక సంస్థలకు కవచకుండలాలుగా ఉన్నటువంటి 73,74 రాజ్యాంగ హక్కులను హరించివేసింది. దీనికి వైసిపి ప్రభుత్వం కూడా చేతులు కలిపి స్థానిక సంస్థలను పూర్తిగా నిర్వీర్యం చేస్తున్నాయి. కాబట్టి తక్షణమే కేంద్రప్రభుత్వం 14, 15వ ఫైనాన్స్ ద్వారా తలసరి నిష్పత్తి ప్రకారం స్థానిక సంస్థలకు నిధులు విడుదల చేయాలి.

కేరళ రాష్ట్రంలాగా ప్రభుత్వం ప్రతిఏటా రాష్ట్ర ప్రణాళిక బడ్జెట్‌లో 50% నిధులను నేరుగా స్థానిక సంస్థలకు విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నాము. న్యాయమైన హక్కులకోసం ఆందోళన చేస్తున్న స్థానిక సంస్థల ప్రతినిధులకు, సర్పంచ్‌లకు సిపిఐ(యం) రాష్ట్ర కమిటీ మద్దతు ప్రకటిస్తున్నది.

**(వి.శ్రీనివాసరావు)**
రాష్ట్ర కార్యదర్శి